గురువారం 22 ఆగస్టు 2024

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

విలేకరులు కావలెను

RNI NO T/TG/2024/1093

Cell: 7013794396

అతితక్కువ కాలంలో 65వేలకు పైగా రీడర్ల మనసు దోచుకున్న ఇయ్యాల్టి న్యూస్ లోకల్ 2 గ్లోబల్ ... ఈ పేపర్ డైలీ పత్రికలో పని చేయుటకు తెలంగాణ వ్యాప్తంగా విలేకరులు కావలెను. కనీస విద్యార్హత కలిగి జర్నలిజంపై ఆసక్తి, తెలుగులో టైప్ చేయగలవారై ఉండాలి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలతో పాటు అన్ని మండలాల వారిగా విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత.. ఆసక్తి ఉన్న వారు వెంటనే సంప్రదించండి.

OFFICE ADDRESS
RRR MEDIA, PATELNGAR, AMBARPET, HYD-500013
email id.ramannews9@gmail.com

జన్వాడ ఫాం హౌస్ పై హైకోర్టులో విచారణ.. హైడ్రా విధివిధానాలు స్పష్టం 2లో

అది హైడ్రా కాదు.. హైడ్రామా: కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి 2లో

పోలాండ్ పర్యటనలో ప్రధాని మోదీ. 45 ఏళ్ల తర్వాత తొలిసారి!.. ఘనస్వాగతం 3లో

ఏఐసీసీ ప్రక్షాళన షురూ..! సొంత టీమ్ ఏర్పాటు చేసుకుంటున్న రాహుల్..! 3లో

రీజినల్ రింగు రోడ్డు దక్షిణ భాగానికి భూసేకరణ

ప్రారంభించాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 21: హైదరాబాద్ రీజినల్ రింగ్‌రోడ్ దక్షిణ భాగానికి వెంటనే భూసేకరణ ప్రారంభించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఆర్?ఆర్?ఆర్ పురోగతిపై కలెక్టర్లు రోజువారీ సమీక్ష నిర్వహించాలన్న సీఎం, భూసేకరణ సహా ఇతర విషయాలపై ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని స్పష్టం చేశారు. ఆర్?ఆర్?ఆర్ పురోగతిపై బుధవారం సచివాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఉత్తరభాగంలో భూసేకరణ, పనుల వివరాలను అధికారులు వివరించారు. భూసేకరణ వేగం పెరగాలని ఆర్?ఆర్?ఆర్ ఉత్తర భాగం పరిధిలోని కలెక్టర్లు రోజువారీగా ఏం చేశారు, ఏం పురోగతి సాధించారు, దక్షిణ భాగంలో భూసేకరణ ప్రక్రియ, ఇతర అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రతిరోజు సాయంత్రం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరాలు అందించాలని సీఎం రేవంత్? ఆదేశించారు. భూసేకరణలో పారదర్శకంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. సీఎస్? శాంతికుమారితో పాటు మౌలికవసతులు, ప్రాజెక్టుల సలహాదారు శ్రీనివాసరాజు, సీఎం ఓఎస్డీ షానవాజ్ ఖాసీం ఆయా జిల్లాల కలెక్టర్లు, రోడ్లు భవనాల శాఖ ఉన్నతాధికారులతో ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేయాలని చెప్పారు. ఎప్పటికప్పుడు పనుల పురగోతిని ఆ గ్రూప్‌లో అప్‌డేట్ చేయాలని సీఎం రేవంత్?రెడ్డి స్పష్టం చేశారు. ఒక సమీక్ష సమావేశానికి మరో సమీక్ష సమావేశం మధ్య పురోగతి తప్పనిసరిగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆర్?ఆర్?ఆర్ దక్షిణ భాగం సంగారెడ్డి-ఆమన్‌గల్-షాద్‌నగర్-చౌటుప్పల్ మార్గానికి సంబంధించి వెంటనే భూ సేకరణ ప్రారంభించాలని పేర్కొన్నారు. ఉత్తర భాగంగా ఇప్పటికే భూ సేకరణ చాలావరకు పూర్తైనందున దక్షిణ భాగంలో ప్రారంభించాలని స్పష్టం చేశారు.

అచ్యుతాపురం సెజ్‌లో రియాక్టర్ పేలుడు

18 మంది మృతి

ఇయ్యాల్టి న్యూస్, అమరావతి, ఆగస్టు 21: అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం అచ్యుతాపురం ఫార్మా సెజ్‌లో భారీ రియాక్టర్ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 18మంది వరకు మృతి చెందారు. పేలుడు ధాటికి గోడతోపాటు మొదటి అంతస్తు స్లాబ్ కూలడంతో శిథిలాల కింద చాలామంది నలిగిపోయారు. దీంతో శిథిలాల కింద మరికొన్ని మృతదేహాలు ఉండొచ్చని అనుమానిస్తున్నారు. మృతులను హారిక, మోహన్, చిన్నారావు, రాజశేఖర్, మహేశ్, సన్యాసి నాయుడు, రామిరెడ్డి, పార్థసారథి, గణేశ్, ప్రశాంత్, నారాయణగా గుర్తించారు. ఈ ఘటనలో 50 మందికిపైగా గాయపడ్డారు. వీరిలో పలువురి పరిస్థితి విషమంగా ఉంది. అచ్యుతాపురం ఫార్మా సెజ్‌లోని ఎసెన్షియా అడ్వాన్స్‌డ్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో బుధవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో రియాక్టర్ పేలింది. భారీ పేలుడు కారణంగా మంటలు చెలరేగాయి. పేలుడు ధాటికి పలువురు కార్మికుల మృతదేహాలు ఛిద్రమయ్యాయి. గాయపడిన వారిలో ఐదుగురు 60 శాతానికి పైగా కాలిన గాయాలతో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాదం జరిగిన సమయంలో ఫ్యాక్టరీలో 300 మంది కార్మికులు ఉన్నట్లు సమాచారం.

నేడు ఘటనాస్థలికి చంద్రబాబు

అచ్యుతాపురం సెజ్ ప్రమాద ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంపై కలెక్టర్‌తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. క్షతగ్రాతులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అవసరమైతే ఎయిర్ అంబులెన్స్ ద్వారా వైజాగ్ లేదా హైదరాబాద్‌కు క్షతగాత్రులను తరలించాలని సూచించారు. కాగా, గురువారం నాడు చంద్రబాబు అచ్యుతాపురం వెళ్లి క్షతగాత్రులను పరామర్శించనున్నారు. ప్రమాదం జరిగిన సెజ్‌ను కూడా ఆయన పరిశీలించనున్నారు.

ఇయ్యాల ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి..
కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మార్పుపై చర్చ..!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 21: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇయ్యాల గురువారం సాయంత్రం ఢిల్లీకి వెళ్లనున్నారు. ఏఐసీసీ నాయకులతో ముఖ్యమైన సమావేశంలో పాల్గొనడానికి సీఎంకు ఈ పిలుపు వచ్చినట్టు తెలుస్తోంది. పార్లమెంట్ ఎన్నికల విజయం జోరులో ఉన్న కాంగ్రెస్.. ఆ పార్టీలో భారీ మార్పులు చేయనున్నట్టు చర్చ నడుస్తుంది. లోక్ సభ విపక్ష నేత రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీలో భారీ మార్పులు చేపట్టనున్నారని సమాచారం. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తో పాటు, పలు రాష్ట్రాల కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ లను మార్చాలనేది రాహుల్ ఉద్దేశం అని ఢిల్లీ కాంగ్రెస్ నాయకులు అనుకుంటున్నారు. ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జిగా ఉన్న దీపా దాస్ ను పశ్చిమ బెంగాల్ కు పంపి, తెలంగాణకు భూపేష్ భగీల్ ను నియమించనున్నారని కాంగ్రెస్ వర్గాల తాజా సమాచారం. ఇందుకోసమే కాంగ్రెస్ అధిష్టానం రేవంత్ తో సమావేశం అవనున్నారా అని రేవంత్ వర్గం చర్చించుకుంటున్నారు.

పదేండ్లు ఓ లెక్క..ఇప్పుడో లెక్క..

అభివృద్ధిని పరుగులు పెట్టిస్తా : డిప్యూటీ సీఎం భట్టి

ఇయ్యాల్టి న్యూస్, ఎర్రపాలెం, ఆగస్టు 21: గత పది సంవత్సరాలు అభివృద్ధి కార్యక్రమాలు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డామని.. ఇందిరమ్మ రాజ్యంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. నిమిషం కూడా వృథా చేయమన్నారు. ఎర్రుపాలెం మండలం జములాపురంలో బుధవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు. జములాపురాన్ని రాష్ట్రానికి ఒక పర్యాటక కేంద్రంగా మార్చే ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. "ఎనిద్రం చెరువును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తాను. ప్రపంచవ్యాప్తంగా ఉన్న టూరిస్టులు రెండు రోజులపాటు జమలాపురంలో గడిపేలా ప్రణాళికలు సిద్ధం చేశాను. జములాపురం టూరిజం ప్రాజెక్టుగా ప్రకటించినప్పటికీ.. గత 15 పాలకుల అలసత్వం వల్ల అభివృద్ధి జరగలేదు. జమలాపురం చెరువు అహ్లాదకరంగా ఉండేలా అనుమతులు మంజూరు చేశాం. త్వరలో పనులకు శంకుస్థాపన చేస్తాను. నాగార్జునసాగర్ ఎడమ కాలువ నుంచి అధికారికంగా తూము ఏర్పాటు చేయించి జమలాపురం చెరువును బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ గా మారుస్తా. ఎరుపాలెం మండలం మొత్తాన్ని సాగర్ మూడవ జోన్ నుంచి రెండవ జోన్ లోకి మార్చి మండలంలో ఎక్కడ సాగు తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతా. రెండో జోన్లో మార్చేందుకు అవసరమైన సర్వేలు, మ్యాపులు, ప్రభుత్వానికి సమర్పిస్తున్నారు. త్వరలోనే జీవో విడుదల అవుతుంది. ఇందుకుగాను బడ్జెట్లో అవసరమైన నిధులు కేటాయించాం." అని స్పష్టం చేశారు.

కొందరికి రుణమాఫీ జరగని మాట వాస్తవమే..

మంత్రి తుమ్మల కీలక వ్యాఖ్యలు

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 21: రుణమాఫీపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 41 లక్షల 78 వేల 892 మంది రైతులు రుణాలు తీసుకున్నారని బ్యాంకులు తమకు నివేదిక అందించాయి. ఆ రైతులు అందరి పేరు మీద మొత్తం రూ.31 వేల కోట్ల బకాయిలు ఉన్నాయి. చిన్న, సన్నకారు రైతులకు ఎక్కువగా రూ.2 లక్షల లోపు రుణాలే ఉన్నాయని తెలిపారు. అందుకే ముందుగా వారికే రుణమాఫీ చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. మిగతా వారికి కూడా దశలవారీగా చేస్తామని హామీ ఇచ్చారు. గత బీఆర్ఎస్ హయాంలో చేసిన లక్ష రూపాయల రుణమాఫీనే దశల వారీగా చేస్తామని దగా చేశారు. రైతులు ఐదేళ్లు ఎదురుచూస్తే.. తీరా ఎన్నికల ముంగిట చేశారు. అది కూడా అందరికీ కాకుండా కొందరికే రుణమాఫీ చేశారని విమర్శించారు. రూ.11 వేల కోట్లు కూడా ఇవ్వకుండా రైతులను నట్టేట ముంచారని మండిపడ్డారు. తాము రుణమాఫీపై ఎలాంటి ఆంక్షలు విధించలేదని అన్నారు. బ్యాంకులు, అధికారులు ఏవైనా తప్పులు చేస్తే వాటిని సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. తక్షణమే తప్పులు సరిదిద్ది రుణమాఫీ వర్తింపజేయాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు.

ఆ మాట కేటీఆర్ నోట్లోంచి వింటుంటే నవ్వొస్తుంది

మంత్రి కోమటిరెడ్డి

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 21: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మించిన భవనాలనే హైడ్రా కూల్చుతోందని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉంటే జన్వాడ ఫామ్‌హౌజ్‌ను సైతం కూల్చివేస్తారు. అందులో ఎలాంటి అనుమానం అవసరం లేదని అన్నారు. అక్రమంగా జన్వాడలో కేటీఆర్ ఫామ్‌హౌజ్ నిర్మించారని మండిపడ్డారు. బీఆర్ఎస్, బీజేపీ రెండూ ఒకటే అని.. ఇక నుంచి బీఆర్ఎస్‌ను కూడా బీజేపీనే అని పిలవాలని ఎద్దేవా చేశారు. అతి త్వరలోనే బీజేపీలో బీఆర్ఎస్ విలీనం కాబోతోందని అన్నారు. కేటీఆర్‌ను చూస్తే జాలి వేస్తోందని విమర్శించారు. మళ్లీ తామే అధికారంలోకి వస్తామని కేటీఆర్ మాట్లాడుతుంటే నవ్వొస్తుందని ఎద్దేవా చేశారు. రేపటి బీఆర్ఎస్ ధర్నాకు వెయ్యి మంది కూడా రారని అన్నారు.

మళ్లీ షురూ.. ఆ ఏరియాలో దంచికొట్టిన వర్షం

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 21: గడిచిన మూడు, నాలుగు రోజులుగా భాగ్యనగరాన్ని వరణుడు వదలట్లేదు. సోమ, మంగళవారాల్లో హైదరాబాద్‌లోని చాలా ప్రాంతాల్లో భారీ వర్షం కురవగా.. బుధవారం కూడా అదే పరిస్థితి నెలకొంది. నగరం పశ్చిమాన ఉన్న శేరిలింగంపల్లి నియోజకవర్గంపై వర్షం ఎఫెక్ట్ భారీగా ఉంటోంది. ఇవాళ శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్, హైటెక్‌సిటీ, మాదాపూర్, కొండాపూర్, గచ్చిబౌలి, కొత్తగూడ, హఫీజ్‌పేట్, రాయదుర్గం, మియాపూర్, మదీనగూడ, అల్విన్ ఎక్స్ రోడ్స్, బీహెచ్ఈఎల్ చౌరస్తా, నల్లగండ్ల, తెల్లాపూర్, హెచ్‌సీయూ, మసీద్ బండ, గుల్‌మోహర్ పార్క్ కాలనీ, లింగంపల్లి రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. ఇక బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, ఫిల్మ్ నగర్, షేక్ పేట, ఖాజాగూడ, మెహదీపట్నం తదితర ప్రాంతాల్లో ఆకాశం మేఘావృతమై ఉంది. చిరు జల్లులు కురుస్తున్నాయి.

జన్వాడ ఫామ్ హౌస్ ఆక్రమణ అయితే నేనే కూల్చివేస్తా : కేటీఆర్

జన్వాడ ఫామ్ హౌస్‌పై మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఒకవేళ ఆ ఫామ్ హౌస్ ఆక్రమణ కిందికి వస్తే తానే దగ్గరుండి కూల్చి వేయిస్తాన్నారు. తెలంగాణ భవన్‌లో మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ..

2లో

సెప్టెంబర్ 17న 'తెలంగాణ ముక్తి దివస్'ను ఘనంగా నిర్వహిస్తాం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు 2లో

సీఎం రేవంత్ పాపం ప్రజలకు శాపం కాకూడదు.. యాదాద్రికి వెళ్లి ప్రార్థిస్తా హరీశ్‌రావు 2లో

రేషన్ కార్డుదారులకు కేంద్రం గుడ్ న్యూస్.. త్వరలోనే అందుబాటులోకి ఆ సరుకులు కూడా ... 2లో

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

అది హైడ్రా కాదు.. హైడ్రామా: కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి

ఇయ్యాల్టి న్యూస్,హైదరాబాద్, ఆగస్టు 21:హైడ్రా కూల్చివేతలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అది హైడ్రా కాదని.. ప్రభుత్వం చేస్తోన్న హైడ్రామా అని విమర్శించారు. అప్పుడు అనుమతులు ఇచ్చింది అధికారులే.. ఇప్పుడు కూల్చివేతలు చేస్తున్నదీ అధికారులే అని మండిపడ్డారు. ఏ ప్రభుత్వమైనా స్థలాలు కాపాడాలి కానీ కూల్చివేతలు చేయడం సరైంది కాదని హితవు పలికారు. రియల్టర్లను రాష్ట్ర ప్రభుత్వం బెదిరిస్తోందని ఆరోపించారు. ప్రస్తుతం తెలంగాణలో బీఆర్ఎస్ కోలుకునే పరిస్థితి లేదని అభిప్రాయపడ్డారు. బీజేపీ ఎదుగుదలను చూసి బీఆర్ఎస్‌ను కాంగ్రెస్ కాపాడుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. కాగా, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రాంతంతో పాటు హెచ్ఎండీఏ, ఔటర్ రింగు రోడ్డు వరకు.. హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లోని కొంత భాగం 'హైడ్రా'లో కలిసి ఉంటుంది. జీహెచ్ఎంసీ సహా 27 మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, 33 గ్రామ పంచాయతీలు హైడ్రాలో భాగం. దాదాపు 2000 చ.కి.మీ పరిధిలో హైడ్రా తన కార్యకలాపాలను నిర్వహిస్తోంది. అక్రమ నిర్మాణాలను గుర్తించి విస్తృతంగా కూల్చివేతలు చేపడుతోంది. దీనిపై రాజకీయ నేతలు భిన్నంగా స్పందిస్తున్నారు.

జన్వాడ ఫామ్ హౌస్ ఆక్రమణ అయితే నేనే కూల్చివేస్తా : కేటీఆర్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 21: జన్వాడ ఫామ్ హౌస్ పై మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఒకవేళ ఆ ఫామ్ హౌస్ ఆక్రమణ కిందికి వస్తే తానే దగ్గరుండి కూల్చి వేయిస్తాను అన్నారు. తెలంగాణ భవన్ లో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. జన్వాడలో ఉన్న ఫామ్ హౌస్ తనది కాదని, అది తన మిత్రుడిది అని వెల్లడించారు. తన మిత్రుడి దగ్గర దానిని లీజుకు మాత్రమే తీసుకున్నాని అన్నారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో ఉన్న అక్రమ నిర్మాణాలు కూల్చివేయడం మంచి నిర్ణయమే అని, మంచి ఎవరూ చేసినా ఆహ్వానిస్తాము అన్నారు. మరి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులకు కూడా ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో ఫామ్ హౌస్ లు ఉన్నాయని వాటిని కూల్చే ధైర్యం ఉందా అని కేటీఆర్ ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డికి కూడా ఫామ్ హౌస్ ఉంది, మరి దాని సంగతి ఏమిటని అన్నారు. తప్పు జరిగితే నేను కూల్చివేయడానికి రెడీగా ఉన్నాను, మరి మీరు కూడా సిద్ధంగా ఉన్నారా అని సవాల్ విసిరారు.

సీఎం రేవంత్ పాపం ప్రజలకు శాపం కాకూడదు.. యాదాద్రికి వెళ్లి ప్రార్థిస్తా: హరీశ్‌రావు

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 21:: సీఎం రేవంత్ రెడ్డి చేసిన పాపం ప్రజలకు శాపం కాకుండా చూసి రక్షించాలని యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహాస్వామిని ప్రార్థిస్తామని మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి పాప పరిహారం కోసం, తెలంగాణ ప్రజల శ్రేయస్సు కోసం గురువారం యాదాద్రి దేవాలయం దర్శించుకొని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర నాయకులతో కలిసి పూజలు చేయబోతున్నామని ఆయన చెప్పారు. ఈ పాపాత్ముడైన ముఖ్యమంత్రిని క్షమించు, తెలంగాణ ప్రజలపై దయ ఉంచు అని యాదగిరి నరసింహాస్వామిని వేడుకుంటామమని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఆగస్టు15 లోగా రైతులందరికి రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి యాదాద్రి లక్ష్మీ నర్సింహాస్వామి మీద ఒట్టు పెట్టి మాట తప్పారు. రూ. 49 వేల కోట్ల వ్యవసాయ రుణాలు ఉన్నాయని డిసెంబర్ నెలలో చెప్పారు. కడుపు కట్టుకుంటే చాలు ఒక్క ఏడాదిలో రూ. 40 వేల కోట్ల రుణమాఫీ చేస్తానని జనవరిలో అన్నారు. కేబినెట్‌లో నిర్ణయించిన రూ. 31 వేల కోట్లు రుణమాఫీ చేస్తామని దేవుళ్ల మీద ఒట్లు పెట్టారు. మొన్నటి బడ్జెట్ కేటాయింపుల్లో రూ. 26 వేల కోట్లకు కుదించారు అని హరీశ్‌రావు గుర్తు చేశారు.

సెప్టెంబర్ 17న 'తెలంగాణ ముక్తి దివస్'ను ఘనంగా నిర్వహిస్తాం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 21:సెప్టెంబర్ 17న రాష్ట్ర వ్యాప్తంగా 'తెలంగాణ ముక్తి దివస్' వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని కేంద్ర మంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. బుధవారం సికింద్రాబాద్ క్లాసిక్ గార్డెన్స్‌లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాయుధ పోరాటంతో రజాకార్ల నుంచి తెలంగాణకు విమోచనం కలిగిన రోజును 'ముక్తి దివస్'గా జరుపుకోవాలని బీజేపీ నాయకులు, కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పని చేయాలని అన్నారు. రాష్ట్రంలో మెజరిటీ ప్రజలకు బీజేపీయే అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. చైనాలోని కమ్యూనిస్టు పార్టీని మించిన అతిపెద్ద పార్టీ బీజేపీ అని కిషన్‌రెడ్డి తెలిపారు. పార్టీ సభ్యత్వ నమోదులో ప్రతిఒక్కరూ ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని అన్నారు.

రేషన్ కార్డుదారులకు కేంద్రం గుడ్ న్యూస్..

త్వరలోనే అందుబాటులోకి ఆ సరుకులు కూడా



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, ఆగస్టు 21:దేశంలోని నిరుపేదలకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. త్వరలోనే రేషన్ షాపులను జన్ పోషణ్ కేంద్రాలుగా తీర్చిదిద్దబోతున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ఇక నుంచి రేషన్ సరుకుల్లో బియ్యంతో పాటు ఉప్పు, పప్పులు, చిరు ధాన్యాలు, పాల ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేదలకు నాణ్యమైన పోషకాలు అందించాలనే లక్ష్యంతో పాటు రేషన్ షాప్ డీలర్ల ఆదాయాన్ని పెంచడమే ధ్యేయంగా పైలట్ ప్రాజెక్ట్ ప్రారంభించబోతున్నట్లు కేంద్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి వెల్లడించారు. మొదటగా రాజస్థాన్, గుజరాత్, తెలంగాణ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో 60 రేషన్ షాపులను 'జన్ పోషణ్' కేంద్రాలుగా తీర్చిదిద్దబోతున్నట్లు మంత్రి తెలిపారు.

ఆడబిడ్డలపై అఘాయిత్యాలకు పాల్పడితే అదే వారికి చివరి రోజు కావాలి: ఏపీ సీఎం చంద్రబాబు



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, ఆగస్టు 21:రాష్ట్రంలో పోలీసింగ్ లో స్పష్టమైన మార్పు కనిపించాలని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. నేరం చేస్తే శిక్ష తప్పదు అనే భయం కనిపించేలా పోలీసు శాఖ పనిచేయాలని సీఎం అన్నారు. నేరం జరిగిన తరువాత నేరస్తులను పట్టుకోవడం, శిక్షించడం ఒక ఎత్తు అయితే%శా%అసలు నేరం చేయాలంటేనే భయపడే పరిస్థితి కల్పించాలని సీఎం అన్నారు. ప్రజల భద్రతకు ఒక భరోసా ఇచ్చేలా పోలీసు శాఖ పనిచేయాలని.. పూర్తి స్థాయి శాంతి భద్రతలతో మళ్లీ ప్రశాంతమైన రాష్ట్రంగా ఏపీ కనిపించాలని సీఎం అన్నారు. రాజకీయ ముసుగులో ఎవరైనా అరాచకాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరించాలని అన్నారు. శాంతి భద్రతలు కాపాడే విషయంలో, నేరాల విచారణ, నేరస్థులకు శిక్షల విషయంలో అధికారులు ఫలితాలు కనిపించేలా పనిచేయాలని సూచించారు. హోం శాఖపై సీఎం నారా చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారు. హోంమంత్రి వంగలపూడి అనిత, డీజీపీ ద్వారాకా తిరుమల రావుతో పాటు పోలీసు శాఖలోని ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

జన్వాడ ఫాం హౌస్ పై హైకోర్టులో విచారణ.. హైడ్రా విధివిధానాలు స్పష్టం



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 21:జన్వాడ ఫామ్ హౌస్ కూల్చివేతను గురువారం వరకు చేపట్టవద్దని తెలంగాణ హైకోర్టు బుధవారం హైడ్రాను ఆదేశించింది. ఈ ఫామ్ హౌస్ ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉండటంతో కూల్చివేసే అవకాశముందని భావించిన బీఆర్ఎస్ నేత ప్రవీణ్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం గురువారం వరకు స్టే విధించింది. పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం హైడ్రాను ఏ ప్రాతిపదికన ఏర్పాటు చేశారని ప్రశ్నించింది. హైడ్రా లీగల్ స్టేటస్, విధివిధానాలను చెప్పాలని ప్రభుత్వాన్ని అడిగింది. హైడ్రా ఏర్పాటును అభినందిస్తూనే... హైడ్రా ఏర్పాటు, కమిషనర్‌కు ఉన్న పరిధులను ప్రశ్నించింది. హైడ్రా... ఓఆర్ఆర్ పరిధిలో పని చేస్తుందని ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలిపారు. ప్రభుత్వ భూములు, చెరువులు, నాలాల పరిరక్షణ హైడ్రా విధి అన్నారు. జీహెచ్ఎంసీతో కలిసి ఇది పని చేస్తుందన్నారు. హైడ్రా జీవో 111 పరిధిలోకి రాదని అడ్వకేట్ జనరల్ కోర్టుకు తెలిపారు.అయితే నిర్మాణాలకు ఒక ప్రభుత్వ శాఖ అనుమతిస్తూ... మరో శాఖ కూల్చివేస్తుందని ఈ సందర్భంగా కోర్టు వ్యాఖ్యానించింది. ఇరవై ఏళ్ల క్రితం నాటి నిర్మాణాలను హైడ్రా ఇప్పుడు కూలుస్తోందని హైకోర్టు పేర్కొంది. ఆగస్ట్ 14న కొంతమంది అధికారులు వచ్చి జన్వాడ ఫామ్ హౌస్‌ను కూల్చివేస్తామని బెదిరించారని పిటిషనర్ తరపు న్యాయవాది హైకోర్టు దృష్టికి తీసుకు వచ్చారు. ఇరువైపుల వాదనలు విన్న హైకోర్టు... జన్వాడ ఫామ్ హౌస్‌కు సంబంధించి అన్ని డాక్యుమెంట్లను పరిశీలించాలని ఆదేశించింది. జీవో 99 ప్రకారం నిబంధనల మేరకు హైడ్రా నడుచుకోవాలని పేర్కొంది.

కేసీఆర్‌తో 10 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు భేటీ..

బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 21:కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అతి త్వరలో కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ విలీనం కాబోతోందని షాకింగ్ కామెంట్స్ చేశారు. అందుకే బీజేపీలో విలీనం అంటూ గేమ్స్ ఆడుతున్నారని విమర్శించారు. రాజ్యసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ నామినేషన్ వేయకపోవడానికి రీజన్ కూడా అదే అన్నారు. ఢిల్లీ లిక్కర్ కుంభకోణం కేసులో అరెస్టై తిహార్ జైల్లో ఉన్న ఎమ్మెల్సీ కవిత కేసును అభిషేక్ మను సింఘ్వీ వాదిస్తున్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు.. ఇటీవలే పది మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కేసీఆర్‌తో భేటీ అయ్యారని సంచలన వ్యాఖ్యలు చేశారు. అభిషేక్ మను సింఘ్వీ ఇప్పుడు బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల ఉమ్మడి అభ్యర్థి అని ఎద్దేవా చేశారు. మరోవైపు ఈ విలీనం ఇష్యూ నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే సచివాలయం ఎదుట విగ్రహా రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు సచివాలయం ఎదుట వాజ్‌పేయి విగ్రహం పెట్టాలని ఉందని మనసులో మాట బయటపెట్టారు. హైడ్రాతో విధ్వంసం సృష్టిస్తోన్న అధికారులు పెద్ద పెద్ద వ్యక్తుల వద్దకు వెళ్లడం లేదని.. అమాయక పేదల వద్దకు వెళ్తున్నారని విమర్శించారు. మహారాష్ట్ర, హరియాణ ఎన్నికల డబ్బుల కోసమే ఈ కూల్చివేతలు చేపట్టారని అన్నారు.

రాఘవేంద్రస్వామి ఆరాధన మహోత్సవంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 21:కాచిగూడ శ్రీ రాఘవేంద్ర స్వామి ఆలయంలో 353వ ఆరాధన మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. బుధవారం ఈ ఉత్సవాల్లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శ్రీ విద్యామాన్య తీర్థులు స్వామి ఎమ్మెల్యేను ఆశీర్వదించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ అధికారులు , కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అర్హులైన రైతులందరికీ రుణమాఫీ అందజేయాలి: బీజేపీ

ఇయ్యాల్టి న్యూస్, ములుగు జిల్లా ప్రతినిధి, ఆగస్టు 21:అర్హులైన రైతులందరికీ రెండు లక్షల రుణ మాఫీ అందజేయాలని బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. బుధవారం ములుగు జిల్లా మంగపేట మండలంలోని రైతు వేదిక వద్ద బీజేపీ నాయకులు రెండు లక్షల రూపాయలు తక్షణమే రుణ మాఫీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నమ్మించి మోసం చేస్తే ఊరుకోమని అన్నారు. రైతులకు అండగా బీజేపీ నిలుసుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు పల్నాటి సతీష్, జిల్లా కార్యదర్శి లింగం పల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఇందారపు ప్రతాప్, చల్లా రాంకీ, మండల నాయకులు పోదేం సుధాకర్, బీజేవైఎం మండల అధ్యక్షులు రాజేష్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి కట్టుకోజు ప్రశాంత్, జిల్లా నాయకులు పగిడిపల్లి చంద్రం, మండల కార్యదర్శి బొల్లికొండ సాంబయ్య, సోషల్ మీడియా ఇంచార్జ్ ఎంబటి నవీన్, బీజేవైఎం శివ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి:ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

ఇయ్యాల్టి న్యూస్, చిన్నచింతకుంట, ఆగస్టు 21: ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం చిన్న చింతకుంట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన హాజరై.. పలువురు లబ్ధిదారులకు మంజూరైన, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు , రైతు బీమా, కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికలపై కీలక సమాచారం..

ఓటరు లిస్టుల తయారీ..

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 21:పంచాయతీ ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయతీల వారీగా ఓటరు లిస్టుల తయారీ, ప్రచురణపై అధికారులతో చర్చించారు. ఓటరు జాబితా తయారీకి రాష్ట్ర ఎన్నికల సంఘం బుధవారం షెడ్యూల్ విడుదల చేసింది. అసెంబ్లీ ఓటరు లిస్టుల ఆధారంగా రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలలో వార్డులు, గ్రామ పంచాయతీల వారీగా ఓటరు లిస్టుల తయారీ, ప్రచురణ కొరకు షెడ్యూల్ విడుదల చేయనున్నారు. 06.09.2024న వార్డులు, గ్రామ పంచాయతీల వారీగా డ్రాఫ్ట్ ఓటరు లిస్టులు ఆయా జిల్లాల్లో మండల అభివృద్ధి అధికారులు, జిల్లా పంచాయతీ అధికారులు తయారు చేసి గ్రామ పంచాయతీలలో ప్రచురిస్తారు. ఆ డ్రాఫ్ట్ ఓటరు లిస్టులపై జిల్లా కలెక్టర్లు, మండల అభివృద్ధి అధికారులు 09.09.2024, 10.09.2024 తేదీలలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా స్థాయి, మండల స్థాయి సమావేశాలు నిర్వహించనున్నారు. వారి సూచనలు, సలహాలు స్వీకరించనున్నారు.

బతుకమ్మకుంట పరిరక్షణకు చర్యలు:హైడ్రా కమిషనర్ రంగనాథ్

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 21:హైదరాబాద్ నగరానికి తలమానికంగా నిలిచే హుస్సేన్ సాగర్ 21 శాతం కబ్జాకు గురైనట్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. అలాగే బతుకమ్మ కుంట దాదాపు కనుమరుగైందని ఆయన అన్నారు. బుధవారం బాగ్‌అంబర్ పేట డివిజన్ బతుకమ్మ కుంట లో కబ్జాకు గురైన స్థలాన్ని ఆయన పరిశీలించారు. బతుకమ్మకుంటకు పూర్వవైభవం తీసుకురావాలని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు కోరారు. ఈ సందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ.. చెరువుల, కుంటల పరిరక్షణ కోసం హైడ్రా మూడు దశల్లో పని చేయబోతున్నట్లు ఆయన తెలిపారు. మొదటి దశలో ఎఫ్?టీఎల్, బఫర్ జోన్లలోని అక్రమ నిర్మాణాలను గుర్తించి కట్టడి చేయడం, రెండో దశలో ఇప్పటికే నిర్మించిన వాటిని కూల్చివేయడం, మూడో దశలో గొలుసు కట్టు చెరువులకు ప్రాణం పోసేలా నాలాలను పరిరక్షించడం, చెరువుల్లో పూడిక తీయడం చేస్తామని రంగనాథ్ వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు డాక్టర్ రోహిణిరెడ్డి, తొలుపునూరి కృష్ణగౌడ్, శంభుల శ్రీకాంత్ గౌడ్, శంభులు ఉషశ్రీగౌడ్, పులిజగన్, గరిగంటి రమేష్, రామ్మోహన్, దిడ్డిరాంబాబు తదితరులు ఉన్నారు.

అమానుషం.. అంత్యక్రియలకు హాజరు కాని కులస్తులు.. మృతదేహం చేసిన తప్పేంటి..?

ఇయ్యాల్టి న్యూస్, సిద్దిపేట, ఆగస్టు 21: ఒక వైపు మనిషి చంద్రుని మీద కాలు మోపేందుకు ప్రయత్నాలు చేస్తుంటే, కొందరు మాత్రం తమ ఉనికిని కాపాడుకునేందుకు కులం, మతం పేరుతో గ్రామాల్లో దారుణాలకు పాల్పడుతున్నారు. ఆటవిక చర్యలతో మరింత దిగజారుతున్నారు. ఇలాంటి ఘటనలు చేసిన వారి పై కేసులు నమోదు అవుతున్న కొంత మందిలో మాత్రం మార్పు రావడం లేదు. కుల బహిష్కరణలు బతికి ఉన్నవారికే కాదు. చనిపోయిన శవాలకు కూడా వర్తింపజేస్తున్నారు. తాజాగా సిద్దిపేట జిల్లాలో ఇలాంటి ఘటన వెలుగులోకి వచ్చింది. అక్బర్ పేట భూంపల్లి మండలం బొప్పాపూర్ గ్రామానికి చెందిన బండమీది సాయిలు అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన అంత్యక్రియలు నిర్వహించేందుకు అతని కులస్తులు ఎవరు ముందుకు రాలేదు. సాయిలు అనే వ్యక్తికి 5 ఎకరాలు పొలాన్ని సాగు చేసుకుంటున్నాడు. అందులో నుండి మూడు గంటలు భూమి విషయంలో నెల రోజుల క్రితం ఇరుగు పొరుగు వారితో గొడవ జరిగింది. ఇది కాస్తా, కుల పెద్దల వరకు వెళ్లింది. ఆ భూమి విషయంలో కులస్తులతో గొడవ జరిగింది. దాంతో సాయిలు కుటుంబాన్ని కుల బహిష్కరణ విధించారు. అప్పటి నుండి సాయిలు ఇంటికి కులస్తులు ఎవరు రావడం లేదు. మాట్లాడం లేదు. అయితే ఇటీవల సాయిలు అనారోగ్యానికి గురయ్యాడు. ఈ క్రమంలోనే తీవ్ర అస్వస్థతకు గురైన సాయిలు మంగళవారం(ఆగస్ట్20) మధ్యాహ్నం మృతి చెందాడు. కాగా ఆయన మృతదేహాన్ని చూడడానికి కూడా కులస్తులు ఎవరు రాలేదు. ఆయన అంత్యక్రియల్లో ఎవరు పాల్గొవద్దని కులస్తులు తీర్మానం చేశారు. బహిష్కరణ అయినా ఇంటి దగ్గరకి ఎవరు వెళ్లిన, వారితో మాట్లాడిన 5వేల రూపాయల జరిమానా వేస్తామని కుల పెద్దలు తేల్చి చెప్పడంతో ఎవరు కూడా అటు వైపు కన్నెత్తి కూడా చూడలేదు. చివరికి కుటుంబసభ్యులు మాత్రమే సాయిలు అంత్యక్రియల్లో పాల్గొన్నారు. కాగా, కుల బహిష్కరణ పేరుతో వేధిస్తున్నారని కుటుంబ సభ్యుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

స్వల్ప లాభాల్లో ముగిసిన భారత స్టాక్ మార్కెట్లు

ఇయ్యాల్టి న్యూస్, బిజినెస్, ఆగస్టు 21: భారత స్టాక్ మార్కెట్లు బుధవారం స్వల్ప లాభాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 102 పాయింట్లు లాభపడి 80,905 వద్ద, నిఫ్టీ 71 పాయింట్లు ఎగిసి 24,770 వద్ద స్థిరపడ్డాయి. నిఫ్టీ స్టాక్స్‌లో దివీస్ ల్యాబ్స్, టైటాన్ కంపెనీ, ఎస్‌బీఐ లైఫ్ ఇన్స్యూరెన్స్, సిప్లా, గ్రాసిమ్ ఇండస్ట్రీస్ భారీగా లాభపడ్డాయి. టెక్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, టాటా స్టీల్, పవర్ గ్రిడ్ కార్ప్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు టాప్ లూజర్లుగా నిలిచాయి.రంగాలవారీగా చూస్తే, రియల్టీ ఇండెక్స్ 1.3 శాతం, బ్యాంక్ ఇండెక్స్ 0.2 శాతం క్షీణించాయి. ఎఫ్ఎంసీజీ, ఫార్మా, మెటల్, టెలికాం, మీడియా 0.5 నుంచి 1 శాతం లాభాల్లో ముగిశాయి. బీఎస్ఈ మిడ్ క్యాప్ ఇండెక్స్ 0.4 శాతం లాభపడగా, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 1 శాతం ఎగిసిపడింది.కాగా డాలర్ మారకంతో భారత కరెన్సీ రూపాయి 14 పైసలు క్షీణించి 83.93 వద్ద స్థిరపడింది. నిన్న రూపాయి 83.79 వద్ద ముగిసింది.

షేక్ హసీనాను తమకు అప్పగించండి..

భారత్‌ను కోరిన బంగ్లాదేశ్

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 21: భారతదేశంలో ఆశ్రయం పొందుతున్న మాజీ ప్రధాని షేక్ హసీనాను తమకు అప్పగించాలని అధికార బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) సెక్రటరీ జనరల్ మీర్జా ఫఖ్రుల్ ఇస్లాం ఆలంగీర్ భారత్‌ను కోరారు. రిజర్వేషన్ కోటాకు వ్యతిరేకంగా విద్యార్థి సంఘాల నేతృత్వంలోని ఆందోళనలను ఆమె అడ్డుకోవడానికి కుట్ర చేశారని ఆరోపణలు గుప్పించారు. బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్ కోటా విషయంలో చెలరేగిన అల్లర్లకు సంబంధించి హసీనాపై నమోదైన హత్య కేసుల్లో విచారణ ఎదుర్కొవల్సిందేనని బీఎన్‌పీ వెల్లడించింది.కాగా, ఢాకాలో మాజీ ప్రెసిడెంట్ బీఎన్‌పీ వ్యవస్థాపకుడు జియా- ఉర్ రెహమాన్ సమాధి దగ్గర మీర్జా ఫఖ్రుల్ నివాళులు ఆర్పించారు. ఆ తర్వాత ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'భారత్ షేక్ హసీనాను చట్టబద్ధంగా బంగ్లాదేశ్ ప్రభుత్వానికి అప్పగించాలి.. ఈ దేశ ప్రజలు ఆమెపై విచారణ జరపాలని అనుకుంటున్నారు.. ఆమె కచ్చితంగా విచారణను ఎదుర్కొవాలి.. షేక్ హసీనాకు ఆశ్రయం కల్పించటంతో భారత్ ప్రజాస్వామ్యం పట్ల తన నిబద్ధతను కలిగి లేదని ఆయన చెప్పుకొచ్చారు. షేక్ హసీనా విద్యార్థి సంఘాల నేతృత్వంలోని నిరసనలు ఎదుర్కొనలేక దేశం విడిచి వెళ్లిపోయింది.. భారత్ హసీనాకు ఆశ్రయం కల్పించటం దురదృష్టకరం అని పేర్కొన్నారు. బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్ కోట ఆందోళనల నేపథ్యంలో ఆగస్టు 5న షేక్ హసీనా ప్రధాని పదవికి రిజైన్ చేసి భారత్ చేరుకుంది. ప్రస్తుతం షేక్ హసీనా భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు.

ఏఐసీసీ ప్రక్షాళన షురూ..! సొంత టీమ్ ఏర్పాటు చేసుకుంటున్న రాహుల్..!

ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, ఆగస్టు 21: ఆలిండియా కాంగ్రెస్ కమిటీ లో భారీ మార్పులు, చేర్పుల దిశగా కసరత్తు జరుగుతోంది. రాహుల్ గాంధీ తన సొంత టీమ్ తయారు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో ఏకంగా సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శినే మార్చనున్నట్టు ఏఐసీసీ వర్గాల్లో విస్తృతంగా చర్చ జరుగుతోంది. అదే సమయంలో మరికొందరు ప్రధాన కార్యదర్శులను తప్పించి కొత్తవారికి ఆ బాధ్యతలు అప్పగించాలని రాహుల్ గాంధీ భావిస్తున్నారు. ఏఐసీసీ కార్యదర్శులుగా 35 మందితో జాబితాను కూడా ఆయన సిద్ధం చేసుకున్నారట. కొద్ది రోజుల వ్యవధిలోనే సంస్థాగత మార్పులపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.ఈ క్రమంలో తెలంగాణ, కర్ణాటక రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జులుగా ఉన్న ప్రధాన కార్యదర్శులను మార్చి మాజీ ముఖ్యమంత్రులకు ఆ బాధ్యతలు అప్పగించనున్నట్టు సమాచారం. అలాగే అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలను దృష్టిలో పెట్టుకుని ఏఐసీసీ నుంచి కొందరు నేతలను తమ తమ సొంత రాష్ట్రాలకు కీలక బాధ్యతలు అప్పగించి పంపనున్నట్టు తెలిసింది. సాధారణంగా ఏ పార్టీలోనైనా మార్పులు, చేర్పులు సహజమే అయినప్పటికీ.. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న మార్పుల్లో సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శిగా ఉన్న కేసీ వేణుగోపాల్‌కు ఉద్వాసన పలకుతారన్న వార్తలే చర్చనీయాంశంగా మారాయి.

విద్యార్థినులకు పోర్న్ వీడియోలు చూపించిన టీచర్

మహారాష్ట్రలో వెలుగులోకి మరో దారుణం..

ఇయ్యాల్టి న్యూస్, క్రైం, ఆగస్టు 21: మహారాష్ట్రలో మరో దారుణం వెలుగులోకి వచ్చింది. టాయిలెట్‌లో ఇద్దరు బాలికలను లైంగికంగా వేధించిన ఘటనపై ప్రజాగ్రహం వెల్లువెత్తుతున్న సంఘటన మరిచిపోక ముందే.. ఒక టీచర్ వక్రబుద్ధి బయట పడింది. అకోలా జిల్లాకు చెందిన ఓ స్కూల్ లోని ఆరుగురు బాలికలకు అశ్లీల వీడియోలు చూపాడని తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. నాలుగు నెలలుగా అతడు విద్యార్థినులకు ఈ పోర్న్ వీడియోలు చూపించి, వేధిస్తున్నాడని సమాచారం. వారు కంప్లైంట్ చేయడంతో ఇప్పుడు పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు.బాలల సంక్షేమ కమిటీ టోల్‌ఫ్రీ నంబర్‌కు ఆ అమ్మాయిలు కాల్ చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. కాగా, ఆ కమిటీ సభ్యులు మంగళవారం అకోలాలోని స్కూల్ కు వచ్చి, వారితో మాట్లాడాగా.. దాని తర్వాత వేధింపుల అభియోగాల కింద సదరు ప్రభుత్వ ఉపాధ్యాయుడిపై కేసు నమోదు చేశారు. ఆ వెంటనే నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నారు. ఇక, ఇదిలాఉంటే.. మహారాష్ట్రలోని థానే జిల్లా బద్లాపుర్ పట్టణంలో మూడు, నాలుగేళ్ల వయసున్న ఇద్దరు బాలికలు లైంగిక వేధింపులకు గురి కావడం సంచలనం రేపుతుంది.

పంద్రాగస్టులో ఎగరని పావురం. నెట్టింట ఆకతాయిల జోకులు!.. క్రమశిక్షణా చర్యలకు ఎస్పీ ఆదేశం

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 21: ఆగస్టు 15న జరిగిన ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అపశృతి చోటుచేసుకుంది. ముంగేలిలో జరిగిన వేడుకల్లో జిల్లా ఎస్పీ గిరిజా శంకర్ జైస్వాల్ పావురాన్ని పైకి విసిరారు. కానీ అది పైకి వెళ్లకుండా కిందపడిపోయింది. దీంతో ఎస్పీ సహా వేదికపై ఉన్న వారంతా అవాక్కయ్యారు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. అంత పెద్ద కార్యక్రమాలు ఇలాంటి పనులేంటి? అని నిలదీస్తున్నారు. ముంగేలిలో స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాన్ని స్థానిక పాలకవర్గం ఆధ్వర్యంలో నిర్వహించారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి బీజేపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి పున్నూలాల్ మోహ్లే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే ముంగేలి కలెక్టర్ రాహుల్ డియో, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ గిరిజా శంకర్ జైస్వాల్ పాల్గొన్నారు. ముగ్గురు అతిథులు పావురాలు పైకి విసిరేందుకు నిర్వాహకులు అందజేశారు. ఎమ్మెల్యే, కలెక్టరు విడుదల చేసిన పావురాలు ఆకాశంలోకి ఎగిరిపోగా.. జిల్లా ఎస్పీ ఎగురవేసిన పావురం మాత్రం కిందపడిపోయింది. దీంతో నిర్వాహకులు మరొక పావురాన్ని జిల్లా ఎస్పీకి అందజేయగా అది పైకి వెళ్లిపోయింది. అయితే ఈ ఘటనకు సంబంధించి సోషల్ మీడియా వేదికగా విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఎస్పీ ఎగరేసిన పావురం అనారోగ్యంతో ఉన్నట్లుగా తెలుస్తుంది. అందుకే కిందపడిపోయినట్లుగా సమాచారం. అయితే ఈ ఘటనపై గిరిజా శంకర్ జైస్వాల్ సీరియస్ అయ్యారు. ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు లేఖ రాసినట్లు మీడియా కథనాలు వెలువడుతున్నాయి.

భయానక రోడ్డు ప్రమాదం..

30 మంది మృతి.. 23 మందికి గాయాలు..

ఇయ్యాల్టి న్యూస్, క్రైం, ఆగస్టు 21:ఇరాన్‌లో పాకిస్థానీ యాత్రికులతో వెళ్తున్న బస్సు బోల్తా పడింది. ఫలితంగా 35 మంది మరణించారు. ఇంకా 18 మంది గాయపడ్డారు. ఇరాన్ ట్రాఫిక్ పోలీసుల ప్రాథమిక పరిశోధనల ప్రకారం.. యాజ్డ్ ప్రావిన్స్‌లో మంగళవారం రాత్రి సమయంలో ఈ ప్రమాదం జరిగింది. బస్సు బ్రేకింగ్ సిస్టమ్ లో సాంకేతిక లోపం కారణంగా ఈ ప్రమాదం జరిగింది. బస్సులో 53 మంది ప్రయాణికులు ఉన్నారు. ఇందులో ప్రధానంగా సింధ్ లోని లర్కానా, ఘోట్కీ ఇంకా ఇతర నగరాల నుండి వచ్చారు.దురదృష్టవశాత్తూ, ఈ ప్రమాదంలో 11 మంది మహిళలు, 17 మంది పురుషులు ప్రాణాలు కోల్పోయారు. గాయపడిన వారిలో ఏడుగురి పరిస్థితి విషమంగా ఉంది. ఆరుగురు గాయపడిన వ్యక్తులు ఇప్పుడు ఆసుపత్రి నుండి కోలుకున్నారు. అని యాజ్డ్ ప్రావిన్స్ సంక్షోభ నిర్వహణ డైరెక్టర్ జనరల్ స్టేట్ తెలిపారు. బ్రేక్ ఫెయిల్ కావడంతో బస్సు బోల్తా పడి మంటలు చెలరేగాయి. ప్రమాదం తర్వాత జరిగిన పరిణామాలను పరిష్కరించడానికి ఇరాన్ లోని పాకిస్థాన్ కాన్సులర్ సేవలను యాజ్డ్ కు వెళ్లాలని కోరింది. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ %శ% లో ఒక పోస్ట్‌లో, పాకిస్తాన్ ఉప ప్రధాన మంత్రి %డ% విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ ప్రమాదంలో గాయపడిన వారి క్షేమం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే మృతుల కుటుంబాలకు తన సానుభూతిని తెలిపారు. ఇదిలా ఉండగా, షియా ఇస్లాంలో కీలక వ్యక్తి మహమ్మద్ ప్రవక్త మనవడు అయిన ఇమామ్ హుస్సేన్ బిన్ అలీకి 40వ రోజు సంతాప దినాలను పురస్కరించుకుని ఇరాక్ లోని కర్బలాలో అర్బయిన్ తీర్థయాత్రలో లక్షలాది మంది షియా ముస్లింలు పాల్గొంటున్నారు.

బొమ్మ అనుకుని పామును కొరికి చంపిన బుడ్డోడు.. ఆ తర్వాత ఏం జరిగిందంటే!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 21: నిండా ఏడాది వయసు కూడాలేని ఓ బుడ్డోడు ఏకంగా పామును చంపాడు. ఇంటి వద్ద ఆడుకుంటున్న చిన్నారి వద్దకు వచ్చిన పామును ఆట వస్తువుగా భావించి.. నోట్లో పెట్టుకుని కసపిస నమిలాడు. దీంతో పిల్లాడి చేతుల్లోనే పాము చచ్చిపోయింది. ఇంత జరిగినా.. పాము పిల్లాడిని కరవక పోవడం కొసమెరుపు. పిల్లాడి నోటి నుంచి రక్తం రావడం.. పక్కన చచ్చి పడి ఉన్న పామును చూసిన తల్లి.. భయంతో ఆసుపత్రికి పరుగులు తీసింది. చిన్నారిని పరిశీలించిన వైద్యులు.. ఆరోగ్య పరిస్థితి చూసి మరింత ఆశ్చర్యపోయారు. ఈ విచిత్ర ఘటన బీహార్‌లోని గయాలో శనివారం (ఆగస్టు 17) చోటు చేసుకోగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకెళ్తే..బీహార్‌లోని గయలోని ఫతేపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జముహర్ గ్రామంలో ఏడాది వయసున్న చిన్నారి తన ఇంటి టెర్రస్‌పై ఆడుకుంటూ ఉన్నాడు. ఇంతలో అటుగా మూడు అడుగుల పొడవున్న ఓ పాము వచ్చింది. పామును బొమ్మగా భావించి.. దానిని పట్టుకుని కొద్ది సేపు ఆడుకున్నాడు. అనంతరం చిన్నారి పాము మధ్య భాగాన్ని నోట్లో పెట్టుకుని నమలడం ప్రారంభించాడు. దీంతో పిల్లాడి నోట్లోని పంటి గాట్ల వల్ల పాము చనిపోయింది. ఇంతలో అక్కడి వచ్చిన చిన్నారి తల్లి అక్కడి దృశ్యాన్ని చూసి ఒక్కసారిగా షాక్‌కు గురైంది. చనిపోయిన పామును చూసి, దాన్ని బయటపడేసి.. చిన్నారిని ఎత్తుకుని పరుగు పరుగున స్థానిక ఆసుపత్రికి తరలించి జరిగిన విషయాన్ని వారికి వివరించారు. ఆసుపత్రి అధికారులు చిన్నారికి అన్ని రకాల పరీక్షలు చేసి మరింత షాక్‌కు గురయ్యారు. పిల్లవాడు పూర్తిగా ఆరోగ్యంగా ఉన్నాడని, ఎలాంటి ప్రమాదం లేదని వెల్లడించారు. చిన్నారి కొరకడం వల్లనే పాము మృతి చెందిందని, చనిపోయిన పాము విషం లేనిదని, అది కాటు వేసినా ప్రమాదం ఉండదని చెప్పారు. ఇది ఎక్కువగా వర్షాకాలంలో కనిపిస్తుందని ఆసుపత్రి అధికారులు తెలిపారు.

పోలాండ్ పర్యటనలో ప్రధాని మోదీ

45 ఏళ్ల తర్వాత తొలిసారి!.. ఘనస్వాగతం

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 21: ప్రధాని మోదీ రెండు విదేశీ పర్యటనల్లో భాగంగా బుధవారం పోలాండ్ చేరుకున్నారు. అక్కడ ఘన స్వాగతం లభించింది. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో మోడీకి స్వాగతం పలికారు. ఈ పర్యటన భారతదేశం-పోలాండ్ స్నేహానికి ఊపందుకుంటుందని%ఠ% ఇరు దేశాల ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తుందని మోడీ ఎక్స్ ట్విట్టర్‌లో పేర్కొన్నారు. భారత్, పోలెండ్‌ల మధ్య దౌత్య సంబంధాలకు 70 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రధాని మోడీ అక్కడ పర్యటిస్తున్నారు. అయితే గత 45 ఏళ్లలో భారత ప్రధాని పోలెండ్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. చివరిసారిగా 1979లో నాటి భారత ప్రధాని మొరార్జీ దేశాయ్ పోలెండ్‌ను సందర్శించారు. గురువారం పోలాండ్ నుంచి ఉక్రెయిన్‌కు వెళ్లనున్నారు. రైల్లో 10 గంటలు ప్రయాణం చేసి మోడీ కీవ్ చేరుకుంటారు. దాదాపు 7 గంటల పాటు అక్కడ గడుపుతారు. ఇరు దేశాల సంబంధాలపై చర్చించనున్నారు. రష్యాతో యుద్ధం తర్వాత మోడీ ఉక్రెయిన్‌లో పర్యటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో సమావేశమై తిరిగి మళ్లీ రైలు మార్గంలోనే పోలెండ్ చేరుకుంటారు. అనంతరం పర్యటన ముగించుకుని భారత్‌కు తిరిగొస్తారు.

అమ్మాయి పిలిచిందని ఆశగా వెళ్లాడు..కట్ చేస్తే, సీన్లోకి ఆమెతోపాటు మరో నలుగురు..

ఆ తర్వాత ఏమైందంటే..

ఇయ్యాల్టి న్యూస్, క్రైం, ఆగస్టు 21: వలపు వల.. విసిరితే విలవిలలాడాల్సిందే.. ఇది తెలియక చాలామంది అమాయకులు జేబును గుల్ల చేసుకుంటున్నారు.. తాజాగా.. ఓ షాకింగ్ ఘటన చోటుచేసుకుంది.. అతనొక వ్యాపారి.. అతనికి ఓ అమ్మాయి పరిచయమైంది.. ఆమె ఈవెంట్ ఆర్గనైజర్‌గా పరిచయం చేసుకుని.. నెంబర్ ఇచ్చింది.. ఇంకేముంది.. ఆ తర్వాత ఫోన్లు కనెక్టయ్యాయి.. తీరా ఏకాంత వేళ ఇంటికి రమ్మని పిలవడంతో గురుడు.. లగెత్తుకుంటూ వెళ్లాడు.. కట్ చేస్తే.. సీన్ రివర్స్ అయ్యింది.. కారులో ఇద్దరూ వెళ్తుండగా.. నలుగురు వ్యక్తులు సీన్లోకి ఎంటరయ్యారు.. మహిళను ఎక్కడికి తీసుకెళ్తున్నావంటూ దబాయిస్తూ.. ఆమెను కారులో నుంచి దింపేశారు. అనంతరం కారు ఎక్కి ముందుకు తీసుకెళ్లి.. బెదిరించి డబ్బులు లాక్కుని.. అక్కడి నుంచి పరారయ్యారు.. ఈ షాకింగ్ ఘటన హైదరాబాద్ నగరంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.. వ్యాపారి నుంచి డబ్బులు వసూలు చేసిన ఘటనలో .. మహిళతో సహా ఐదుగురిని గుడ్డిమల్కాపూర్ పోలీసులు ఆగస్టు 20న మంగళవారం అరెస్టు చేశారు. ఫర్నీచర్ వ్యాపారి అయిన బాధితుడు.. ఇటీవల ఈవెంట్ ఆర్గనైజర్‌గా ఉన్న మహిళను కలిశాడు. ఒక వారం క్రితం, ఆమె వ్యాపార ప్రమోషన్ కార్యకలాపాల గురించి చర్చించడానికి మెహిదీపట్నంలోని తన ఇంటి దగ్గరకు రమ్మని పిలిచింది. వెళ్లిన తర్వాత ఇద్దరు కారులో మాట్లాడుకుంటున్నారు.. ఈ క్రమంలోనే.. కొద్ది నిమిషాల తర్వాత రెండు బైక్‌లపై వచ్చిన నలుగురు వ్యక్తులు కారును అడ్డగించారు. మహిళను ఎక్కడికి తీసుకెళు న్నావని అడిగి ఆమెను కారులో నుంచి దింపేశారు. అనంతరం కారు ఎక్కి ముందుకు వెళ్లాలని బెదిరించారు. అనంతరం వారు అతన్ని ఆసిఫ్ నగర్, సన్ సిటీ, అత్తాపూర్, ఇతర ప్రాంతాలకు తీసుకెళ్లారు.. ఈ సమయంలో వారు యూపీఐ ద్వారా డబ్బు బదిలీ చేయాలని అతన్ని బెదిరించారు. తరువాత, అతని దగ్గర నుంచి 90వేలకు పైగా నగదును ట్రాన్స్‌ఫర్ చేసుకున్నారు. అనంతరం నిందితులు బాధితుడిని మెహిదీపట్నం వద్ద దించి పరారయ్యారు. దీంతో సదరు వ్యాపారి పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు.బాధితుడు అందించిన వివరాల ఆధారంగా పోలీసులు నిందితులు జోహా ఖాతూన్‌తో పాటు సయ్యద్ ముస్తఫా అలీ, బషీర్ ముస్తఫా, ముజాఫిర్ అహ్మద్, అబ్దుల్ ఫాజిల్‌లుగా గుర్తించారు. అనంతరం కోర్టులో ప్రవేశపెట్టి.. నిందితులందరినీ జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

చూసి ముర్వాలే

04

గురువారం 22 ఆగస్టు 2024

బాలీవుడ్‌పై రిషబ్ శెట్టి వివాదాస్పద కామెంట్స్.. ఫ్యాన్స్ ఫైర్!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 21:కన్నడ నటుడు, కాంతార ఫేమ్ రిషబ్ శెట్టి తాజాగా బాలీవుడ్‌పై వివాదాస్పద కామెంట్స్‌తో వార్తల్లో నిలిచారు. బాలీవుడ్ సినిమాలు భారత్‌ను చెడుగా చూపిస్తుంటాయని అన్నారు. ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్స్ లో బాలీవుడ్ మన దేశాన్ని తక్కువ చేసి చూపించిందని తెలిపారు. తాను దేశం గర్వపడేలా సినిమాలు చేయాలని ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. దీంతో ఆయన విమర్శల పట్ల బాలీవుడ్ అభిమానులు మండిపడుతున్నారు. కొందరు రిషబ్ షెట్టిని తీవ్రంగా విమర్శిస్తున్నారు. గతంలో ఆయన నటించిన కొన్ని సినిమాల్లోని సీన్లను పోస్ట్ చేస్తూ ట్రోల్ చేస్తున్నారు. కాగా, ఇటీవల ప్రకటించిన జాతీయ సినిమా అవార్డుల్లో కాంతార మూవీకి గాను రిషబ్ శెట్టి జాతీయ ఉత్తమ నటుడిగా ఎంపికైన విషయం తెలిసిందే.

నాగ్ చైతన్య, శోభిత పెళ్లి ఆ దేశంలోనే.. వారం రోజుల పెళ్లి సందడి..?

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 21:అక్కినేని యంగ్ హీరో నాగ చైతన్య, యంగ్ హీరోయిన్ శోభితతో ప్రేమాలో ఉన్నాడు. ఇటీవలే ఈ జంట ఎంగేజ్మెంట్ కూడా చేసుకున్నారు. నాగ్ చైతన్య గర్ల్ ఫ్రెండ్ శోభితా ధూళిపాళతో ఆగస్ట్ 8న నిశ్చితార్థం చేసుకున్నారు. నిశ్చితార్థం తర్వాత వీరిద్దరు ఎప్పుడు పెళ్లి చేసుకుంటారు అని చాలా మంది ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నాగ్ చైతన్య గతంలో హీరోయిన్ సమంత రూత్ ప్రభుని వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. అయితే పెళ్లయిన నాలుగేళ్లకే ఇద్దరూ విడిపోయారు. అక్టోబర్ 2021లో, సమంత, నాగ్ చైతన్య విడాకులు తీసుకుంటున్నట్లు సోషల్ మీడియాలో పోస్ట్ చేసి అభిమానులకు షాక్ ఇచ్చారు. ఆ తర్వాత నాగ్ చైతన్య నటి శోభితతో డేటింగ్ చేశాడు. ఇప్పుడు విదేశాల్లో అట్టహాసంగా శోభితను పెళ్లి చేసుకోబోతున్నట్టు తెలుస్తోంది.శోభిత్, నాగ్ చైతన్య అతి త్వరలో పెళ్లి చేసుకోనున్నారు. ఈ ఇద్దరూ త్వరలోనే డెస్టినేషన్ వెడ్డింగ్ చేసుకోనున్నారని తెలుస్తోంది. పారిస్‌లో వీరి వివాహం జరగనుంది. వారం రోజుల పాటు ప్రీ వెడ్డింగ్ కార్యక్రమాలు, పెళ్లి వేడుకలు జరగనున్నాయని టాక్. గ్రాండ్ డెస్టినేషన్ వెడ్డింగ్ తర్వాత, నాగ్ చైతన్య, శోభిత హైదరాబాద్‌లో తమ స్నేహితుల కోసం రిసెప్షన్ పార్టీని ఏర్పాటు చేయనున్నారని తెలుస్తోంది. ఇప్పటి వరకు కుటుంబం నుంచి కానీ,ఈ ఇద్దరి నుంచి కానీ ఎలాంటి అధికారిక సమాచారం రాలేదు.

మంచు లక్ష్మి మత్తెక్కించే పోజులు..

చూస్తే మతి పోవాల్సిందే!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 21:మంచు లక్ష్మి గ్లామరస్ పోజులతో మెస్మరైజ్ చేసింది. పొట్టి నిక్కరులో అందాల కనువిందు చేసింది. అమ్మడి ఫోటోలు చూసి నెటిజన్లు మైమరచి పోతున్నారు.

బోల్డ్ సీన్స్ లో చెలరేగిపోయిన అనుష్క సిస్టర్.. రుహానీ శర్మను చూస్తే అంతే..!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 21:ఇప్పటివరకూ పద్ధతైన క్యారెక్టర్స్ లో నటించిన రుహానీ శర్మ..ఒక్కసారిగా హద్దులుదాటింది. రీసెంట్ గా ఓటీటీలోకి వచ్చిన ఆగ్రా సినిమాలో బోల్డ్ సీన్స్ లో చెలరేగిపోయింది

పైట తీసేసి.. షర్ట్ విప్పేసి స్రవంతి షో.. అబ్బా ఈ ఫొటోలు చూశారంటే!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 21:తెలుగు బుల్లితెరపైకి ఎంతో మంది అమ్మాయిలు యాంకర్లుగా ఎంట్రీ ఇస్తున్నారు. కానీ, అందులో కొందరు మాత్రమే సక్సెస్ అవుతుండగా.. మిగిలిన వాళ్లు టాలెంట్ ఉన్నా లక్ లేక ఇబ్బందులు పడుతున్నారు. అలాంటి వారిలో యాంకర్ కమ్ యాక్టర్ స్రవంతి చోకారపు ఒకరు. ఈ అమ్మడు రీసెంట్‌గా షేర్ చేసిన పిక్స్.

భారీ అందాలతో అషు అరాచకం..

హాట్ షోకు అసలైన అర్థం చెప్పేలా!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 21:తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎంతో మంది అమ్మాయిలు ఇప్పుడు సినిమా రంగంలో సత్తా చాటుతున్నారు. అలాంటి వారిలో కొందరు మాత్రమే బోల్డుగా ఉంటూ సెన్సేషన్‌గా మారుతున్నారు. అందులో హాట్ లేడీ అషు రెడ్డి ఒకరు. తాజాగా ఈ భామ వదిలిన ఫొటోలను మీరే చూసేయండి మరి!

బిగ్‌బాస్ సీజన్ 8డేట్ వచ్చేసింది..ఎప్పట్నించి మొదలంటే..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 21: బుల్లితెర రియాలిటీ షో బిగ్‌బాస్ సీజన్ 8 మొదలవ్వబోతుంది. తెలుగులో ఇప్పటికే 7 సీజన్లు పూర్తి చేసుకున్న బిగ్ బాస్ ఇప్పుడు 8వ సీజన్ తో రాబోతుంది. ఈసారి కూడా నాగార్జునే హోస్ట్ చేస్తున్నారు. ఇటీవల బిగ్ బాస్ సీజన్ 8 ప్రోమోని కూడా విడుదల చేయగా తాజాగా బిగ్ బాస్ మొదలయ్యే డేట్ ని ప్రకటిస్తూ మరో ప్రోమోని విడుదల చేసారు. బిగ్ బాస్ తెలుగు సీజన్ 8 సెప్టెంబర్ 1 నుంచి మొదలు కానుంది. సెప్టెంబర్ 1న ఆదివారం సాయంత్రం 7 గంటలకు గ్రాండ్ ఓపెనింగ్ ఎపిసోడ్ స్ట్రీమింగ్ అవ్వనుంది. ఆ రోజే హౌస్ లోకి ఎవరెవరు కంటెంటెంట్స్ వెళ్తారో తెలుస్తుంది. ఆ తర్వాత సోమవారం నుంచి శుక్రవారం వరకు ప్రతి రోజు రాత్రి 9.30 గంటలకు, శని, ఆదివారాల్లో రాత్రి 9 గంటలకు బిగ్ బాస్ షో స్టార్ మా ఛానల్ లో ప్రసారం కానుంది.దీంతో బిగ్ బాస్ ఫ్యాన్స్ ఈ షో కోసం ఎదురుచూస్తున్నారు. ఈ షోలోకి ఎవరు వెళ్లనున్నారు అని అధికారికంగా ప్రకటించకపోయినా పలువురు పేర్లు అయితే వినిపిస్తున్నాయి. రీతూ చౌదరి, యాంకర్ విష్ణుప్రియ, కుమారి ఆంటీ, యాదమ్మ రాజు, బర్రెలక్క, ఓ సెలబ్రిటీ కపుల్, నటి రేఖ భోజ్.. ఇలా పలువురు పేర్లు వినిపిస్తున్నాయి. మరి వీళ్లల్లో ఎవరు బిగ్ బాస్ కి వెళ్తారో చూడాలి.

PUBLISHED AND PRINTED BUY K.RAKESH. ON BEHALF OF RRR MEDIA ..Editor : **RR RATHNA**, Address.Patel Nagar Chowrastha, Amberpet, Hyderabad,Telangana - 500013.
RNI NO. T/TG/2024/ 1093 ..Mobile No : 7013794396, 9949152838 ,Website : www.eyyaltynews.comEMAIL ..ramannews9@gmail.com.